'ఆదిత్య'లో ఐబిఎం స్కిల్స్‌బిల్డ్ శిక్షణ

ప్రజాశక్తి-మదనపల్లి : పట్టణంలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, హైదరాబాద్‌లోని ఎడ్యునెట్ ఫౌండేషన్ సహకారంతో, రెండు రోజులపాటు ఐబిఎం స్కిల్స్‌బిల్డ్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి తెలిపారు. మొదటి రోజు ప్రారంభోత్సవ వేడుకలో కార్యదర్శి, కరస్పాండెంట్ ఆర్.రామమోహన్‌రెడ్డి, అధ్యక్షులు ఎం.నాగమల్లారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. రిసోర్స్ పర్సన్లు అశ్విని కుమార్, ఇ.నరేంద్ర ఐబిఎం స్కిల్స్‌బిల్డ్ కార్యక్రమ ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు తగ్గ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి, కంప్యూటర్ సైన్స్ రంగంలో నిరంతర అభ్యాసం అవసరమని, విద్యార్థులు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి. రాయుడు విద్యార్థులను ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం ద్వారా ఆచరణాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు. డీన్లు, విభాగాధిపతులు, ఎఐ అండ్ డిఎస్ హెచ్‌ఒడి డాక్టర్ ఆర్. మహమ్మద్ షఫీ, సిఎస్ఇ హెచ్‌ఒడి డాక్టర్ ఎం. రోషిణి, సిఎస్ఇ హెచ్‌ఒడి డాక్టర్ కె.లక్ష్మయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పథకాలను బాధ్యతగా అందిస్తున్నాం

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్ర వ్యాప్తంగా పథకాలను భారంగా కాకుండా బాధ్యతగా ప్రజలకు అందజేస్తున్నామని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమంతో ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారు అన్నారు. పోలవరం, అమరావతి నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో అనుభవశాలి చంద్రబాబును ప్రజలు పట్టం కట్టి అభివృద్ధిని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకే రాష్ట్ర అభివృద్ధికి సిఎం చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతున్నారని పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీ నుంచి స్త్రీ శక్తి పథకం వరకు పథకాలన్నింటినీ కూటమి పార్టీల కార్యకర్తలు ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చే పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యతను గ్రామ వార్డు స్థాయి నుంచి రాష్ట్రస్థాయి నేతల వరకు తీసుకోవాలని చెప్పారు. కరువుతో అల్లాడుతున్న రాయలసీమ జిల్లాలకు హంద్రీనీవా, గాలేరు నగరి పథకాల ద్వారా సాగు తాగునీరు అందించేందుకు సిఎం కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. రెండో విడతలో హెచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా రాయచోటి, పీలేరు, పుంగనూరు, మదనపల్లి నియోజక వర్గాలకు సాగు తాగునీరు అందుతుందని చెప్పారు. రూ.350 కోట్లతో శ్రీనివాసపురం రిజర్వాయర్ లైనింగ్ ప్రధాన కాలువ పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి నియోజకవర్గంలో ఏడాదిన్నర కాలంలో రూ.100 కోట్ల నిధులతో తాగునీరు రహదారుల అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. రూ.100 కోట్లతో రాయచోటిలో యునాని మెడికల్ కళాశాల ఏర్పాటు, జిల్లా కేంద్రమైన రాయచోటిలో నూతన ఆర్‌టిసి బస్టాండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా రాయచోటి నియోజక వర్గంలో 790 పల్లెలకు తాగునీరు అందిస్తామన్నారు. ఈనెల 11న 50 పడకల ట్రామా కేర్ ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, రాష్ట్ర పాల ఏకిరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు, ఫారెస్ట్ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్ పాల్గొన్నారు.

సారా రహిత జిల్లాగా మారుస్తాం

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

ప్రజాశక్తి - రాయచోటి

నవోదయం 2.0 కార్యక్రమం కింద నాటు సారా వల్ల కలిగే దుష్ప్రభావాలను సంపూర్ణ అవగాహన కల్పించి జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ఏకగ్రీవంగా ఆమోదించామని కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్‌పి విద్యా సాగర్ నాయుడు, జిల్లాస్థాయి కమిటీ సభ్యులతో కలిసి జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ జయరాజు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, సూపరింటెండెంట్ జె.మధుసూదన్, ఎఇఎస్ జోగేంద్ర, ఆర్‌డిఒ శ్రీనివాస్, డిఆర్‌డిఎ పీడీ సత్య నారాయణ, ఎల్‌డిఎం ఆంజనేయులు, స్కిల్ డెవలప్మెంట్ మేనేజర్ దాసరి నాగార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను నాటు సారా రహితంగా తీర్చిదిద్దేందుకు జిల్లా స్థాయి కమిటీతో పాటు 71 గ్రామ స్థాయి కమిటీలు, 19 మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి నాటు సారా వల్ల కలిగే దుష్ప్రభావాలను, తయారీ, రవాణా, అమ్మకం చేయడం వల్ల కలిగే చట్ట పరమైన శిక్షలు, వాటి పర్యవసానాల గురించి సంపూర్ణ అవగాహన కల్పించామని ఆమోదించామని చెప్పారు. జిల్లాలో సారాయి తీవ్రతను బట్టి ఎ కేటగిరీ కింద 6 గ్రామాలు, బి కేటగిరీ కింద 32 గ్రామాలు, సి కేటగిరీ కింద 33 గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రజా ప్రతినిధులను, గ్రామ పెద్దలను, ప్రభుత్వ అధికారులను, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనేటట్లు చేసి అవగాహన కల్పించామని చెప్పారు. కరపత్రాలు, గోడ పత్రాలు, కళాజాత బృందాలు, హోర్డింగ్ ద్వారా నాటు సారా వల్ల కలిగే దుష్పరిణామాలను ప్రజలకు తెలియజేశామని పేర్కొన్నారు. గుర్తించిన గ్రామాల్లో 650 మంది పాత ముద్దాయిలలో 494 మందిని సంబందిత తహ శీల్దార్ వద్ద మంచి ప్రవర్తన బైండోవర్ చేయడంతో పాటు సదరు గ్రామాలలో రెవెన్యూ, పోలీసు, ఫారెస్ట్, ఇతర అధికారులచే సిఎస్‌ఒ అపరేషన్స్, దాడులు నిర్వహించామని చెప్పారు. జిల్లాలో నాటు సారా ప్రభావిత ప్రాంతాల నుండి 325 మందిని ప్రత్యామ్నాయ ఉపాధి కేఓసం గుర్తించి డిఆర్‌డిఎ ద్వారా 125 మందికి రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. అధికారుల సమిష్టి కృషితో సారాయిని పూర్తిగా నిర్మూలించామన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

లబ్ధిదారుడికి ఆటో తాళం అదజేస్తున్న కలెక్టర్ శ్రీధర్

ముఖ్యమంత్రి హామీని నెరవేర్చిన కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

రాజంపేట మండలం బోయినపల్లిలో ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా అనారోగ్య పింఛను అందుకున్న సుమిత్రమ్మ భర్తకు ఇచ్చిన హామీని మంగళవారం ఉదయం కలెక్టర్ శ్రీధర్ చామకూరి నెరవేర్చారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా రాజంపేట మండలం పెద్దకారంపల్లి గ్రామ పంచాయితీ ములక్కాయపల్లిలో నివాసముంటున్న సుమిత్రమ్మ ముఖ్యమంత్రి చేతులమీదుగా అనారోగ్య పింఛన్ రూ.15 వేలు అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సుమిత్రమ్మ భర్త వెంకటేశ్వర రాజుతో మాట్లాడినప్పుడు తాను పాత ఆటోను నడుపుకుంటున్నానని తెలుపగా, నూతన ఆటోను ఆయనకు అందజేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్ రూ .3.45 లక్షలతో కొత్త ఈ-ఆటోను కొనుగోలు చేసి సుమిత్రమ్మ భర్త వెంకటేశ్వర రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రాజు నారా చంద్రబాబు నాయుడుకు, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, డిఆర్‌ఒ మధుసూదనరావు పాల్గొన్నారు.

పాఠశాల క్లస్టర్ వ్యవస్థను బలోపేతం చేయాలి

- ఎన్‌టిఎ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరాజు

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలంటే క్లస్టర్ పాఠశాల విధానాన్ని మరింత బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు. మంగళ వారం వైఎస్ఆర్ కడప జిల్లా పర్యటనకు విచ్చేసిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో నోబుల్ టీచర్ అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షులు రామకృష్ణంరాజు, సంఘ నాయకులతో కలసి పలు ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా క్లస్టర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు డిడిఒ అధికారాలు ఇవ్వడం, వారికి క్లస్టర్ పరిధిలోని అన్ని పాఠశాలలపై అకడమిక్, పరిపాలన బాధ్యతలు ఇచ్చినప్పుడే పాఠశాల విద్యా వ్యవస్థ బలోపేతం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను మెగా డిఎస్‌సి ద్వారా అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా భర్తీ చేస్తున్నందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన మంత్రి విజయవాడలోని తన క్యాంపు కార్యాలయానికి నేరుగా వచ్చి కలవమని చెప్పడం చెప్పారన్నారు. కార్యక్రమంలో ఎన్‌టిఎ కడప జిల్లా అధ్యక్షులు రామకృష్ణమరాజు, రాష్ట్ర నాయకులు అబ్దుల్ గఫూర్, నారాయణరెడ్డి, ఆదిల్‌బాష, జిల్లా నాయకులు బిసి సుబ్బరాయుడు, అఫ్జల్‌బాషా పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎన్‌టిఎ నాయకులు

వైఎస్ఆర్‌కు జగన్, షర్మిల నివాళి

వైఎస్ఆర్ ఘాట్ వద్ద వేర్వేరుగా ప్రార్థనలు నిర్వహిస్తున్న వైఎస్.జగన్, వైఎస్.షర్మిల

ప్రజాశక్తి - వేంపల్లె/పులివెందుల టౌన్/లింగాల

వైఎస్ఆర్ కడప జిల్లా వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలోని వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఘాట్ వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల వేర్వేరుగా నివాళులర్పించారు. రాజశేఖర్‌రెడ్డి 16వ వర్థంతి సందర్భంగా జగన్ తన సతీమణి భారతి, తల్లి విజయమ్మతో కలిసి వైఎస్ఆర్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తమ తండ్రి వైఎస్ఆర్‌కు నివాళులర్పించేందుకు మూడు రోజుల పర్యటనలో భాగంగా జగన్ పులివెందులకు వచ్చారు. వైఎస్ఆర్‌కు నివాళులర్పించిన అనంతరం ఇడుపులపాయ నుంచి లింగాలలో జలహారతి ఇచ్చేందుకు వెళ్లారు.

జగన్ ఇడుపులపాయ నుంచి వెళ్లిన తర్వాత పిసిసి అధ్యక్షులు షర్మిల తన తండ్రికి నివాళులర్పించేందుకు తల్లి విజయమ్మ, కుమార్తె అంజలి, కుమారుడు రాజారెడ్డి, కోడలు అట్లూరి ప్రియాతో కలిసి ఘాట్ వద్దకు చేరుకున్నారు. గంట పాటు వైఎస్ఆర్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వైఎస్ఆర్ సమాధికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా షర్మిల విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు వైఎస్ఆర్‌ను గుండెల్లో చిరకాలం పెట్టుకుని ఆరాధిస్తున్నారన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. సమావేశంలో డిసిసి అధ్యక్షులు విజయ జ్యోతి, ధృవకుమార్‌రెడ్డి, ఇర్ఫాన్‌బాషా, సింగం రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, శివమోహన్‌రెడ్డి, నరసింహులు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాల గరవం బాబు, సత్యసాయి ఉపాధ్యక్షుడు చిలమర్తురు మోహన్ గాంధీ పాల్గొన్నారు.

ప్రభుత్వమే ఉల్లి కొనుగోలు చేయాలి : జగన్

ప్రభుత్వమే ఉల్లి పంటను కొనుగోలు చేయాలని మాజీ సిఎం జగన్ అన్నారు. మండలంలోని తాళ్లపల్లెలో బైపిరెడ్డి, జయరామిరెడ్డి అనే రైతులు తమ పంట పోలాల్లో సాగు చేసిన ఉల్లి పంటను మాజీ జగన్ పరిశీలించారు. పంటల సాగుపై రైతులతో మాట్లాడారు. చీనీ, అరటి, నిమ్మతో పాటు ఆయా పంటలు సాగు చేసిన రైతులు అందరూ జగన్ రెడ్డి ముందు పంటలు సాగు చేసిన గిట్టుబాటు ధర లేక నష్టాలపాలు అవుతున్నట్లు రైతులు వాపోయారు. కూటమి పాలనలో గ్రేడింగ్ ఉన్న ఉల్లి క్వింటాళ్ల రూ.800 ఉండగా గ్రేడింగ్ తగ్గిన ఉల్లికి రూ.300 నుంచి రూ.500 వరకు పలుకుతున్నట్లు రైతులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. రైతులు సాగు చేసిన పంటలను విడిచి పెట్టే ఆలోచనలో రైతులు ఉన్నారని ప్రభుత్వం పట్టించుకోవాలని చెప్పారు. కూటమి పాలనలో అరటి పంట రూ.3 వేలకు కోసేందుకు ముందుకు రావడం లేదని చెప్పారు. వైసిపి ప్రభుత్వ పాలనలో అరటి రూ.30 వేలు పలికిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతులను పూర్తిగా గాలికి వదిలేశారని మండిపడ్డారు. కార్యక్రమంలో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంగా ఎన్నికలు జరపాలి

ప్రజాస్వామ్యంగా ఎన్నికలు జరిపే ధైర్యం టిడిపికి లేదని, జడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో ప్రజలు ఓటు వేసే అవకాశం కూడా కల్పించలేకపోయారని, పోలీసులు అడ్డుపెట్టుకొని దౌర్జన్యాలు చేశారని, రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా సంతోషంగా లేరని జగన్ అన్నారు. నల్లపరెడ్డిపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. సూపర్‌సిక్స్ హామీలతో ప్రజలను మోసం చేశారన్నారు. దౌర్జన్యం, అన్యాయం చేయాలని చూస్తే ప్రజలు వచ్చే ఎన్నికల్లో టిడిపిని బంగాళాఖాతంలో కలిపేస్తామన్నారు.

అంబకపల్లె గంగమ్మకుంట ప్రారంభం

మండలంలోని అంబకపల్లెలోని గంగమ్మకుంటను జగన్ ప్రారంభించారు. వైసిపి ప్రభుత్వం హయాంలో రూ.1.40 కోట్లతో 14 ఎకరాలలో రూపకల్పన చేసుకున్న గంగమ్మకుంటకు ఎంపీ అవినాష్‌రెడ్డితో కలిసి జగన్ జలహారతి ఇచ్చారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గడికోట శ్రీకాంత్‌రెడ్డి

జిల్లాను ముక్కలు చేయొద్దు : 'గడికోట'

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

జిల్లాల పునర్విభజన పేరుతో అన్నమయ్య జిల్లాను ముక్కలు చేయొద్దని, జిల్లాను ముక్కలు చేసి మరికొన్ని నియోజకవర్గాలు వేరు చేసి ఇంకో జిల్లా చేయడం వల్ల జిల్లా వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన పేరుతో అన్నమయ్య జిల్లాను ముక్కలు చేయొద్దని భౌగోళికంగా రాష్ట్రవ్యాప్తంగా సర్వేలు నిర్వహించి రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడేలా వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారని చెప్పారు. అన్నమయ్య జిల్లాను ముక్కలు చేయ్యొద్దని, అదనంగా మండలాలు, నియోజకవర్గాలు కలిపితే అభ్యంతరం లేదని జిల్లాను ముక్కలు చేసి చిన్నాభిన్నం చేయ్యొద్దని హితవు పలికారు. నంద్యాల, తిరుపతి జిల్లాల కోసం ఏళ్ల తరబడి ఉద్యమాలు జరిగాయన్నారు. జగన్మోహన్ రెడ్డి వల్లే అన్ని రకాల సర్వేల ఆధారంగా కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారన్నారు. సూపర్ సిక్స్ సంబరాలు దేనికోసం చేస్తున్నారని, మహిళలకు రూ. 1500 వేస్తున్నారా? నిరుద్యోగ యువతకు భృతి ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. రాయచోటిలో నాడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజనీ సహకారంతో ఎంపీ మిథున్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రిను కోరమన్నారు. దాని ఫలితంగా రాయచోటిలో యూనాని మెడికల్ కళాశాల కోసం కృషి చేశామన్నారు. కాలేటివాగుతో రైతులకు శాశ్వత ప్రయోజనం లభిస్తుందని, వాటర్ గ్రిడ్ పనులను త్వరగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లాలో ఖరీఫ్ లో 15 శాతం కూడా రైతులు పంట వేయలేదని, రైతుభరోసా పూర్తిగా ఇవ్వలేదని, స్పెషల్ గ్రేడ్ మున్సిపాల్టీకి కేంద్రం నుంచి నిధులు పెరిగాయని చెప్పారు. మీడియా సమావేశాలు ప్రచురిస్తే మీడియాపై కేసులు పెడుఉన్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

స్మార్ట్ కిచెన్లతో నాణ్యమైన భోజనం

- విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె/కడప అర్బన్

స్మార్ట్ కిచెన్లు ఏర్పాటు చేయడంతో నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించవచ్చని, రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేస్తామని విద్య, ఐటి శాఖ మంత్రి లోకేష్ అన్నారు. దేశంలోనే తొలిసారిగా కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలోని చింతకొమ్మదిన్నె ఎంపిపి పాఠశాల ఆవరణలో రూ.2 కోట్లతో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ అడ్వాన్స్‌డ్ స్మార్ట్ కిచెన్‌ను లోకేష్ మంగళవారం ప్రారంభించారు. కమలాపురం 2, జమ్మలమడుగు 2, కడపలో 1 స్మార్ట్ కిచెన్‌ను మంత్రి లోకేష్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద ఈ 5 స్మార్ట్ కిచెన్ల ద్వారా 136 పాఠశాలలకు చెందిన 10,332 మంది విద్యార్థులకు 13 ప్రత్యేక వాహనాల్లో ఆహారాన్ని పంపిస్తారని పేర్కొన్నారు. న్యూట్రిషనిస్ట్ పర్యవేక్షణలో సోలార్ పవర్‌తో పనిచేసే ఈ స్మార్ట్ కిచెన్‌లో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తారని తెలిపారు. మెరుగైన నాణ్యత కోసం ఇక్కడ ప్రత్యేక ఏర్పాటుచేసిన ఆర్‌ఒఆర్ ప్లాంటును ఏర్పాటు చేశామన్నారు. స్మార్ట్ కిచెన్‌ను ప్రారంభించిన తర్వాత అనంతరం ఆయన స్థానిక విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యార్థుల లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో విద్యార్థులకు అందిస్తున్న పలు పథకాలు, నాణ్యమైన విద్యతో పాటు, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లవేళలు పాటుపడుతుందని భరోసాని ఇచ్చారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం సందేహాలను నివృత్తి చేశారు. అంతకుముందు మంత్రి నారా లోకేష్ పెండ్లిమర్రి మండలంలోని పగడాలుపల్లెలో ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పురుషులు వసతి గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూసా 2.0 నిధులతో రూ.12 కోట్లతో నూతన భవన నిర్మాణాలు చేపట్టామన్నారు. రూ.10.5 కోట్లతో వైవీయూ భవనాలకు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. కొప్పర్తి ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ లో నూతనంగా ఏర్పాటైన ఎగ్జిక్యూటివ్ సెంటర్ భవనం, టెక్నోడోమ్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్, కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ హబ్ లోని టెక్సానా వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూఎక్కడైతే మహిళలు గౌరవింపబడుతారో అపుడే సమాజం కూడా గౌరవంగా ఎదుగుతుందన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులేస్తేనే ఆ కుటుంబంతో పాటు ఆ సమాజం మొత్తం అభివృద్ధి పథంలోకి వెళుతుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవితమ్మ, పరిశ్రమలు, వాణిజ్య శాఖా మంత్రి మంత్రి టిజి భరత్, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, కమలాపురం, కడప ఎమ్మెల్యేలు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, మాధవి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, జెసి అదితి సింగ్, ఎస్‌పి అశోక్‌కుమార్, యోగి వేమన విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, ప్రొద్దుటూరు వైయస్సార్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.జయరామిరెడ్డి, పి.ఎం.ఉష విశ్వవిద్యాలయ సమన్వయకర్త డాక్టర్ తుమ్మల చంద్ర శేఖర్, పాలకమండలి సభ్యులు ప్రొఫెసర్ చద్రమతి శంకర్, మాదక్క, ఎపిఐఐసి ఎమ్‌డి అభిషిక్త్ కిషోర్, టెక్నో డోమ్ కంపెనీ సిఎండి సాకేత్ గౌరవ్, ప్లాంట్ హెడ్, విక్టర్ ప్రేమ్ రాజ్, వైస్ ప్రెసిడెంట్ ఫ్రాంక్లిన్ జోష్, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్‌రెడ్డి, ఆర్‌డిఒ జాన్ ఎర్విన్, ఎపిఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తి, డిఐసి జిఎం చంద్‌బాషా పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె : స్మార్ట్ కిచెన్ శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి లోకేష్

సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

డిసెంబర్‌లో వైజాగ్‌లో ఐదురోజుల పాటు జరగబోయే సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని ఆశా వర్కర్లకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు పిలుపునిచ్చారు. మంగళవారం ఆశా డే సందర్భంగా పలు పిహెచ్‌సిలు సందర్శించి ఆశాలను కలుసుకుని వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాలకు సిఐటియు పోరాట ఫలితంగా 62 సంవత్సరాల వయోపరిమితి, ప్రసూతి సెలవులు 180 రోజులు, గ్రాట్యుటి రూ.15 వేలు అమలు చేస్తున్నట్లు చెప్పారన్నారు. ధరలకు తగ్గ వేతనాలతో పాటు, ఆరేళ్లుగా జీతాలు పెంచకపోతే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. నాణ్యమైన సెల్‌ఫోన్లు ఇవ్వ కుండా ఫలితాలు అడగడం సరైనదికాదన్నారు. బిజెపి అమలుచేయాలని చూస్తున్న లేబర్ కోడ్స్ అమలు చేయడం ధ్యేయంగా స్కీమ్ వర్కర్లను, కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే విధంగా బిజెపి కార్మిక చట్టాలలో మార్పులు చేయడం దారుణమన్నారు. ఆ మార్పులను వెంటనే ఉపసంహరించుకో వాలని డిమాండ్ చేశారు. కార్మికుల పోరాడి సాధించిన, 29 చట్టాలను, నాలుగు లేబర్ కోడులుగా, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చారన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, ఎనిమిది గంటల పనిని,12 గంటలకు పెంచటం, రాష్ట్ర ప్రభుత్వం, ఎనిమిది గంటలను 10 గంటలకు పెంచడం అన్యాయమన్నారు. కనీస వేతనాలు, జీతాలు పెంచాలని కార్మికులు, స్కీం వర్కర్లుకోరుతూ ఉంటే, పెంచకపోగా, కార్మికుల పని గంటలు పెంచడంతో దుర్మార్గమన్నారు. మహిళా కార్మికులతో రాత్రి సమయాల్లో పని చేయించుకునే విధంగా మార్పు చేయటం, ఓవర్ టైమ్‌ను పెంచటం వంటి మార్పులను కార్మిక చట్టాలలో మార్పులు చేసిందని విమర్శిం చారు. మహిళలపై లైంగిక వేధింపులు, హత్యలు, అత్యాచారా లు జరుగుతున్నాయని, అలాంటిది రాత్రిపూట పనులు చేయిస్తే మహిళలకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో మరో సారి ప్రజనీకాన్ని నిలువు దోపిడీ చేయడానికి కార్మిక చట్టాలలో చేసిన మార్పులను తెస్తున్నదని వీటిని ప్రభు త్వాలు ఉపసంహరించుకునేంతవరకు, కార్మిక వర్గం వీధిపోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఇన్ఫోసిస్ నారాయణమూర్తి, ఎల్అండ్‌టి సుబ్రమణ్యన్ కార్మికుల శ్రమను దోపిడీ చేసి లాభాలు గడిరచేందుకు మాట్లా డుతున్నారని, దానిని నిజం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెస్తున్న లేబర్ కోడ్స్‌కు అనుగుణంగానే రాష్ట్ర ప్రభు త్వం కార్మిక చట్టాలలో మార్పులు చేసిందన్నారు. వెంటనే మార్పు చేసిన చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కు ముందు ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు కార్మిక అనుకూల విధానాలు తెస్తామని చెప్పి ఇప్పు డు పెట్టుబడిదారులకు అనుకూల విధానాలు అనుసరిస్తున్నారని, కార్మికులతో పెట్టుకున్న ప్రభుత్వాలేవి కూడా అధికారంలో లేవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశా నాయకురాళ్లు సునంద, సునీత రెడ్డిరాణి, ఉమా, గీత, ప్రసన్న, పద్మావతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక
ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ, ప్రజల పక్షాన నిలిచి
నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా
పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
భరత్ కుమార్ నల్లపరెడ్డి, DEE
సి.గోవర్ధన్, AEE, ఎమ్.శివనాయక్, AEE,
ఎస్.కళ్యాణ్ కుమార్ రాజు, AEE,
కె. రెడ్డెయ్య,AE, MI సబ్ డివిజన్, రాయచోటి

రైతులకు ఇ-క్రాప్ పంట నమోదుపై అవగాహన కల్పిస్తున్న జెడిఎ

ఇ-క్రాప్ పంట నమోదు చేసుకోవాలి : జెడిఎ

ప్రజాశక్తి- కలకడ

ప్రతి రైతు తప్పనిసరిగా ఈ- క్రాప్ నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శివన్నారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కదిరాయ చెరువు, ఏనుగొండపాలెం పంచాయితీలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి రైతులతో మాట్లాడుతూ ప్రతి రైతు తప్పకుండా ఈ- క్రాప్ పంట నమోదు చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఈ నమోదు వల్ల రైతులకు అన్ని విధాల మేలు జరిగేందుకు అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. రైతులు కొత్త తరం ఎరువులైన నానో యూరియా, నానో డీఏపీ, పిఎస్ బి, కే ఆర్ బి, సూడోమోనాస్, వంటి ఎరువులు వాడినచో వాతావరణ సమతుల్యత ఉండేందుకు అవకాశాలు ఉన్నట్టు తెలిపారు. అదేవిధంగా భూసారం పరిరక్షించబడుతుందని రైతులకు సూచించినట్టు తెలిపారు. ప్రతి రైతు ఈ అవకాశాలను వినియోగించుకుని అధిక దిగుబడులు పొందేందుకు అవకాశాలు ఉన్నట్లు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి రాజు, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఆర్ ఎస్ కె ఇన్చార్జి లోకేష్, రైతులు, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

జగన్‌ను కలిసిన మైనార్టీ నాయకుడు కలీమ్

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వాల్మీకిపురానికి చెందిన వైసిపి మైనారిటీ నాయకుడు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. దివంగత మహానేత వైఎస్‌రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు మూడు రోజుల పర్యటనలో భాగంగా పులివెందులకు వచ్చిన జగన్మోహన్ రెడ్డిని ఆయన కలిశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి శ్రేణులకు ఎల్లవేళల పార్టీ అండగా ఉంటుందని, కూటమి పాలకుల దురాగతాలను ఎండగట్టాలన్నారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడాలని, వైసిపి శ్రేణులకు మంచి భవిష్యత్తును కల్పిస్తామన్నారు. రాబోవు ప్రభుత్వంలో పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డికి మంత్రి పదవిని కల్పించి నియోజకవర్గ ప్రజల కోరికను తీర్చాలని మాజీ సీఎం జగన్‌ను కోరినట్లు ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ పేర్కొన్నారు.

నేత్రదానం చేద్దాం.. అమరజీవిగా ఉందాం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

నేత్రదానం చేద్దాం.. అమరజీవిగా ఉందాం అని మండలంలోని చింతపర్తి పిహెచ్‌సి డాక్టర్ జులేఖ బేగం అన్నారు. మంగళవారం మండలంలోని చింతపర్తి పిహెచ్‌సిలో ఆశాడే కార్యక్రమంలో భాగంగా జాతీయ నేత్రధాన పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోగొట్టుకున్న కంటి చూపును చికిత్స ద్వారా గానీ, నేత్రదానం ద్వారా గానీ పొందవచ్చునన్నారు. వయస్సు, కులమతాలతో సంబంధం లేకుండా ఎవరైనా నేత్రధానం చేయవచ్చునన్నారు. దానం చేయవలసిన వ్యక్తి మరణించిన ఆరు గంటలలోపు ఐ బ్యాంకుకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం నేత్రధానంపై అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, సిహెచ్‌ఒ అరుణ, సూపర్‌వైజర్ బహుద్దీన్, భానుబి, సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్‌ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపరాదు

ప్రజాశక్తి- రామాపురం

హెచ్‌ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపరాదని మండల వైద్యాధికారి వినోద్ కుమార్, ప్రజా చైతన్య సేవా సంస్థ అధినేత చెన్నారెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్యారోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ, ప్రజా చైతన్య సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం హెచ్‌ఐవి ఎయిడ్స్ నియంత్రణ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్‌ఐవి ఎలా వ్యాపిస్తుంది, ఎలాంటి జాగ్రత్త తీసుకుంటే నియంత్రించవచ్చు, హెచ్‌ఐవి వ్యాధిగ్రస్తులు పట్ల సమాజంలో వివక్షత ఇవ్వకూడదని తర్వాత అంశాలపై అవగాహన కల్పించారు హెచ్‌ఐవి ఎయిడ్స్ యాక్ట్ 2017 ఎఆర్‌టి మందులు, ఎపిఎస్ ఎసిఎస్ యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి తెలియజేశారు. చెడు వ్యసనాలకు డ్రగ్స్‌వాడకం వల్ల కలిగే అనర్థాలు, నష్టాలగురించి వివరించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒలు ఎం.ఎల్.హచ్‌పిలు, ఎంపిహెచ్‌ఎస్ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అందుబాటులో 20 మెట్రిక్ టన్నుల యూరియా : ఎఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులోకి తెచ్చినట్లు మండల వ్యవసాయ అధికారిని మంజుల తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులకు అవసరమైన యూరియాను మండలంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అగ్రహారం రైతు సేవా కేంద్రం పరిధిలో 20 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. గురువారం మరో 20 మెట్రిక్ టన్నుల యూరియా మండలంలో అందుబాటులో ఉంచనున్నట్లు వివరించారు. మండలంలోని రైతులకు మాత్రమే యూరియాను రైతు సేవా కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఇతర మండలాల రైతులకు మండలంలో యూరియాను ఇవ్వడం జరగదని తెలిపారు. మండలంలోని రైతులు కూడా ఇతర మండలాలకు వెళ్లి ఇబ్బందులు పడవద్దు అన్నారు. రైతులు దీనిని గమనించి వారికి సరిపడా యూరియాను మండలంలోనే తీసుకొని వ్యవసాయానికి ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

సౌమ్యనాథుని ఆలయంలో ఘనంగా పవిత్ర ప్రతిష్ట

ప్రజాశక్తి - నందలూరు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీసౌమ్యనాథ స్వామి వారి ఆలయంలో పవిత్రోత్సవాలలో భాగంగా మంగళవారం ఘనంగా పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు బాలబోగం, పవిత్ర హోమం, బలిహరణ, శాత్తుమొర, తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. సాయంత్రం పవిత్ర హెూమం, నివేదన, శాత్తుమొర, గోష్టి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సాయికృష్ణ, పలువురు అర్చకులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ దిలీప్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ బుధవారం పవిత్ర సమర్పణ, పవిత్ర హోమం, శాత్తుమొర, నివేదన జరుగనుందన్నారు. గురువారం మహా పూర్ణాహుతి, పవిత్ర విసర్జన, కుంభప్రోక్షణ, మహా నివేదన, పవిత్ర వితరణ తదితర కార్యక్రమాలు జరుగనున్నాయి. సాయంత్రం ఉత్సవమూర్తులకు ఊరేగింపు నిర్వహిస్తారన్నారు.

వైసిపి బలోపేతానికి కృషి చేయండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నందలూరు

మండలంలో వైసిపి బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ అరవపల్లిలోని గొబ్బిళ్ళ అక్షర స్కూల్ ఆవరణంలో ముఖ్య నాయకులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకేపాటి ఆయన మాట్లాడుతూ నూతన గ్రామ కమిటీల ఏర్పాటుపై చర్చించారు. ప్రతి నాయకుడు, కార్యకర్త గ్రామాల్లో తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపిపి అనుదీప్, మహిళా మండల అధ్యక్షులు పల్లె మాధవి, ఎంపిటిసి కసిరెడ్డి రమేష్‌రెడ్డి, గొబ్బిళ్ళ త్రినాథ్, గుండు మల్లికార్జున్‌రెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, గాదిరెడ్డి నర్సారెడ్డి, హస్తవరం సుబ్బరామిరెడ్డి, చొప్ప నరసింహారెడ్డి, అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, మధురాజు, బూసిరెడ్డి రాజశేఖరరెడ్డి, విజయుడు, షేక్ షావలి, ఇబ్బు, అజీజ్, నవాబ్, గోల్డ్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

పేదల గుండెచప్పుడు వైఎస్ఆర్ : 'చింతల'

మదనపల్లె : వైఎస్ఆర్‌కు నివాళులు అర్పిస్తున్న రిటైర్డ్ ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

పేదల గుండె చప్పుడు దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. వైఎస్ఆర్ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ 104, 108, ఫీజురీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను ప్రవేశ పెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగులమ్మ, నాయకులు బిడ్డల కేశవరెడ్డి, నీళ్లభాస్కర్, శ్రీధర్‌రాయల్, పులి శివారెడ్డి, చికెన్‌మస్తాన్, సైపుల్లా, రాజాబాబు, శ్యామ్, ఇలియాజ్, సత్యపాల్‌రెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు. **మదనపల్లె:** రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు స్థానిక తట్టివారిపల్లి వద్దనున్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ప్రజాకర్షక సంక్షేమ పథకాల ద్వారా అందరి హృదయాల్లో నిలిచిపోయిన వైఎస్ఆర్ సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జి.వి.ప్రసాద్, ఉపాధ్యాయులు కె.విష్ణువర్ధన్‌రెడ్డి, ఆర్.వి.రమణారెడ్డి, జి.నారాయణరెడ్డి, పి.వెంకటరామన్ రెడ్డి, ఎస్.ఎల్.వి.సుబ్బారెడ్డి, జి.వి.ఆర్. లాడ్జ్ రమణ, గార్లా అశోక్ ఫ్యాన్సీ స్టోర్ శేఖర్, సీనియర్ నాయకులు తెట్టు కుమారస్వామి పాల్గొన్నారు. **రామాపురం :** మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో, బస్ షెల్టర్ సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహాలకు వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పింఆరు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు పాల్గొన్నారు. **వీరబల్లి :** మండలంలో రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ఎంపిపిల సంఘం ఉపాధ్యక్షులు రాజేంద్రనాథ్‌రెడ్డి, వైసిపి పంచాయతీ విభాగం ప్రధాన కార్యదర్శి వీరాగిరెడ్డి, అభిమానులు నివాళులు అర్పించారు. మంగళవారం మండలంలోని గుర్రప్పగారిపల్లి, వీరబల్లి బస్టాండ్‌లో మండల వ్యాప్తంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అభిమానులు నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, ఎంపిటిసి పురుషోత్తంరెడ్డి, సర్పంచి గోపి రెడ్డి, శ్రీరాములురెడ్డి, ఆర్ఎం రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బిసి జిల్లా నాయకులు మట్టి భూషణ్, నరేంద్ర కుమార్, చిన్న స్వామి, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు నరేష్ స్వామి, లోకేష్, పవన్, బ్రహ్మయ్య పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతిని పురష్కరించుకుని తట్టివారిపల్లి వద్ద నిస్సార్ అహ్మద్ తో పాటు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, నూతన కాలువ అనీషా రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మనుజారెడ్డి, ఎపిఎండిసి మాజీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం, వైసిపి మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎ.కరీముల్లా, ఎస్‌టి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున, మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వీ.ఎస్.రెడ్డి, తట్టి శ్రీనివాసులురెడ్డి, వైస్ ఛైర్మెన్ జింకా చలపతి కౌన్సిలర్లు, ఈశ్వర్ నాయక్, పాల్ చంద్రశేఖర్, కో ఆప్షన్ మెంబర్ శారదారెడ్డి పాల్గొన్నారు. **కలకడ:** మాజీ సిఎం రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని బస్టాండ్ ఆవరణంలో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి, మాజీ మార్కెటింగ్ యార్డ్ కమిటీ చైర్మన్ బరకం రవికుమార్‌రెడ్డి, సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, పీలేరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మస్తాన్ అహ్మద్, ఎంపిటిసిలు ముబారక్‌బాషా, ఈశ్వర్ నాయుడు, కృష్ణారెడ్డి, వైసిపి నాయకులు మోహన్ రాజా నాయుడు, మధుసూదన్‌రెడ్డి, కృష్ణయ్య పాల్గొన్నారు. **నందలూరు:** మాజీ సిఎం రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని కూడలిలోని విగ్రహం వద్ద ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, వైసిపి కన్వీనర్ సిద్ధవరం గోపిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు భూమన శివశంకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి అనుదీప్, పల్లె మాధవి, గొబ్బిళ్ళ త్రినాథ్, సోమిశెట్టి ప్రభాకర్, ఆకేపాటి జగదీశ్వర్‌రెడ్డి, గుండు మల్లికార్జున్‌రెడ్డి, పెనుబాల నాగసుబ్బయ్య, షావలి, మహబూబ్ బాషా, శంకర్, పొదిలి దేవి పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** వైసిపి మండల అధ్యక్షులు కొమ్మేపల్లి శ్రీనివాసులురెడ్డి, ఎంపిపి నరసింహులు, వైస్ ఎంపిపి జయప్రకాశ్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆర్.ఐ.రమణారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రామారావు, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

రామాపురం : వైఎస్ఆర్‌కు నివాళులర్పిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు

ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న చమర్తి జగన్మోహన్ రాజు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి యల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. యల్లటూరు భవన్‌లో అభిమానులు, కార్యకర్తల మధ్య భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు, జ్యూస్ పంపిణీ చేశారు. అన్నా క్యాంటీన్‌లో పేదలకు భోజన వసతి కల్పించి స్వయంగా వడ్డించారు. మన్నూరులోని ప్రత్యేక అవసరాల కలిగిన పిల్లలు ఉండే భవిత కేంద్రంలో అన్నదానం చేసి కేంద్రంలోని పిల్లలతో కలిసి భోజనం చేశారు. **'చమర్తి' ఆధ్వర్యంలో..** పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలను టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, ఊటుకూరు మాజీ సర్పంచ్ ఎం.ఎల్ నారాయణ, టిడిపి నాయకులు తలిశెట్టి రమేష్ పాల్గొన్నారు. **జనసేన పార్టీ కార్యాలయంలో** పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా భువనగిరి పల్లి నుంచ పార్టీ కార్యాలయం వరకు జన సైనికులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కె.ఎస్. నరసింహ, కొరముట్ల హరి, గోపాల్ పాల్గొన్నారు. **వీరబల్లి :** పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం హరిహరుల ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని ఎంపిడిఒ కార్యాలయం ముందు జనసేన నాయకులు గుగ్గిళ్ళ వెంకటేష్, సాయిరాజ్, ఆధ్వర్యంలో కేక్‌ను యువ నాయకుడు వెంకటేష్ కట్ చేశారు. పలువురికి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎటిఎం ఖాదర్ వలీ, ఎపిఒ చంద్రకళ, పంచాయతీ సెక్రెటరీ వరప్రసాద్, ఇసి ఆంజనేయులు, సెక్రెటరీ చంద్రుడు, ఇసి గంగాధర్, పంచాయతీ రాజ్ నాగూర్ మీరా, రూప, శీను, మనీ రాయల్, వెంకటరమణ, అశోక్, నాని రాయల్, హేమంత్ రాయల్, సిద్దు, కార్తీక్, శివ, రహీం, వెంకటేష్, ప్రదీప్ రెడ్డి, ఆది పురుష్ కూటమి నాయకులు పాల్గొన్నారు. **మదనపల్లె :** పవన్ కల్యాణ్ జన్మదినాన్ని మదనపల్లెలో ఘనంగా నిర్వహించారు. పట్టణం, రూరల్ పరిధిలోని నీరుగట్టువారిపల్లిలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరం నిర్వహించగా, సిటిఎం ప్రాంతంలో అన్నదానం చేపట్టారు. కార్యక్రమాలను నాయకులు చైతన్య, ఆదికేశవులురెడ్డి, దారంఅనిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నదాన, రక్తదాన కార్యక్రమంలో పాల్గొని పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. **రామాపురం :** పవన్ కల్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని వృద్ధులకు అన్నదానం చేయడం మనసుకు సంతోషంగా ఉందని జనసేన నాయకుడు పప్పిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన సైనికులు, వీర మహిళలు, ప్రేమాలయం సిబ్బంది పాల్గొన్నారు. **గాలివీడు :** జనసేన మండల అధ్యక్షులు షేక్ బాబ్జి గేట్ ఆధ్వర్యంలో పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కూరగాయల మార్కెట్‌లో కేక్ కట్ చేసి పారిశుధ్య కార్మికులను సన్మానించి, వారికి దుస్తులు పంపిణీ చేశారను. 300 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో గాలివీడు మాజీ సర్పంచ్ మహమ్మద్ రియాజ్, గో రాన్ చెరువు మాజీ సర్పంచ్ బసవరాజు, కూటమి నాయకులు ఆనంద్, మల్లికార్జున నాయుడు, పాకాల రవి, సుదర్శన్, .మీటే నాయక్, శ్రీనివాసులురెడ్డి, దామోదర, కార్యకర్తలు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. మదనపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు, బాలింతలకు పాలు, బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాందాస్ చౌదరి పాల్గొన్నారు. **చిట్వేలి :** స్థానిక ఆర్.కె కళ్యాణ మండపంలో పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలుఎమ్మెల్యే అరవ శ్రీధర్, తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ముక్కరూపనందరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుంచి ర్యాలీగా కళ్యాణ మండపం వరకు వచ్చారు. రక్తదానం, పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, గిరిజనుల కు దుస్తుల పంపిఇణీ వంటి కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం జన సైనికులతో కలిసి బైకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతెంసెట్టి నాగేంద్ర, రాజుగుంట సర్పంచ్ గుత్తి నరసింహ, మాదాసు నరసింహ, పగడల వరలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కారుమంచి సంయుక్త, నానబల నాగార్జున, కొనిశెట్టి సుబ్బారాయుడు, సత్యనారాయణ, పాల్గొన్నారు. **నిమ్మనపల్లె :** పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ మండల అధ్యక్షులు ప్రదీప్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు తోట కళ్యాణ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పురా వెంకటరమణ, ఐటిడిపి సురేష్, దేవేంద్రరెడ్డి, శ్రీపతి, జనసేన పార్టీ యూత్ లీడర్ అప్రోజ్, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చూడాలి : ఎంపిపి

ప్రజాశక్తి- కలకడ

మాట్లాడుతున్న ఎంపిపి శ్రీదేవి

ప్రజలతో మమేకమై ప్రతి అధికారి మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపిపి శ్రీదేవి అన్నారు.న మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలో ఉన్న పంచాయతీలలో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా వైద్య సిబ్బంది చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు చేరేలా చర్యలు చేపట్టి, ప్రతి అధికారి రాజకీయాలకు అతీతంగా పనిచేసే అన్ని రంగాలలో మండలం అభివృద్ధి చెందేలా చొరవ తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. అనంతరం వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించే రోగాలు బారిన పడకుండా సిబ్బందిని అప్రమత్తం చేసి గ్రామాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వైద్యాధికారి మల్లికార్జున తెలిపారు. అనంతరం వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు సింగల్ గ్రూపు, ఇ-క్రాపు, ఈ పంట నమోదు చేసుకోవడం వల్ల రైతులకు లాభదాయంగా ఉంటుందని పేర్కొన్నారు. రైతులు పంట నమోదు చేసుకోవడం వల్ల పంటలు నష్టం వాటిలితే వాటి ప్రభుత్వం నుండి రైతులకు రుణాలు పొందేందుకు అవకాశం ఉందని సూచించారు. 80 శాతం రాయితీతో ప్రభుత్వం డ్రోన్స్ ఇస్తామన్నారు. ఐదు మంది రైతులు కలిసి రూ. రెండు లక్షలు కట్టినచో వారికి ప్రభుత్వం నుండి రూ.9.80 లక్షలు విలువచేసే డ్రోన్స్ వస్తాయని, ఈ విషయాన్ని ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ అధికారులు, రైతులకు తెలియ చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. మండలంలో నీటి సమస్య ఉన్నట్లు తమ దృష్టికి తెస్తే వాటిని పరిష్కరిస్తామని ఆర్డబ్ల్యూఎస్ ఎఇ పేర్కొన్నారు. దీనిపై బాలయ్యగారిపల్లి సర్పంచ్ విశ్వనాథ నాయుడు నీటి సమస్యలు అధికంగా ఉన్నాయని, పంచాయతీలలో పైపులైన్లు పగిలి ప్రజలకు సరిగా నీళ్లు రావడంలేదని వాటిని వెంటనే సరి చేయాలని ఏఈని నిలదీశారు. మండలంలో ఎక్కడ నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. గృహాలు కట్టుకోవడానికి అడ్వాన్స్‌గా డబ్బులు ప్రభుత్వం ఇచ్చిందని వీటిని కట్టకుండా డబ్బులు చాలడం లేదంటూ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు చేపట్టకపోవడం దారుణమని హౌసింగ్ ఎఇ తెలిపారు. ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్నామని ఐసిడిఎస్ పిఒ రాజమ్మ పేర్కొన్నారు. మండలంలో ఎక్కడ గాని బాల్య వివాహాలు జరపకూడదని, వాటిని ప్రోత్సహించిన, నిర్వహించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి జైలు పాలు కావడం తప్పనిసరిగా జరుగుతుందని సూచించారు. ఒకవేళ బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తమ ద ృష్టికి తెలిసిన ప్రజా ప్రతినిధులు గ్రామస్థాయి అధికారులు 1098 నెంబర్ ద్వారా వివరాలు తెలపాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 0 వడ్డీతో రుణాలను అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని ఎస్సీ, ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలని ఏపిఎం పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ భాను ప్రసాద్, ఎఒ జగదీశ్వర్, డిప్యూటీ ఎంపిడిఒ ప్రతాపరెడ్డి, డిటి భార్గవి, డాక్టర్ మోహన్, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

యూరియా కోసం వ్యవసాయ కేంద్రానికి వచ్చిన రైతులు

యూరియా కోసం ఎగబడిన రైతులు

- చేతులెత్తేసిన అధికారులు

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు యూరియా కష్టాలు మొదలయ్యాయి. ప్రయివేట్ దుకాణాల్లో నిర్ణీత ధర కంటే అధికంగా విక్రయిస్తుండడంతో రైతులు వ్యవసాయ కేంద్రాల వైపు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో మదనపల్లె వ్యవసాయ కేంద్రంలో ఒక్కో రైతుకు రెండు బస్తాల యూరియాను నిర్ణీత ధరకే విక్రయిస్తున్నారన్న సమాచారం రావడంతో మదనపల్లె నియోజకవర్గంలోని మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాల్లోని రైతులే కాకుండా పుంగునూరు, పలమనేరు, తంబళ్లపల్లి తదితర నియోజకవర్గాల నుంచి అధిక సంఖ్యలో రైతులు మదనపల్లె వ్యవసాయ కేంద్రానికి తరలివచ్చారు. దీంతో అధికారులు స్టాకు ఉన్నంత మేరలో మదనపల్లె నియోజకవర్గ పరిధిలోని రైతులకు యూరియాను విక్రయించారు. గంటల వ్యవధిలోనే సరుకు అయిపోవడంతో అధికారులు చేతలెత్తేశారు. ఈ మేరకు రైతులు వ్యవసాయ కేంద్రం వద్ద అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎఒ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి రైతుకూ యూరియా అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. అందుకు తగ్గ యూరియా బస్తాలను ఆయా రైతు భరోసా కేంద్రాలకు తరలిస్తున్నామని చెప్పారు. మండల పరిధిలో 8 రైతు భరోసా కేంద్రాలు ఉండగా ఇప్పటికే 352 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేశామని, ఇంకా రైతుల అవసరాల మేరకు తెప్పించి ఏ ఒక్క రైతుకు ఇబ్బంది లేకుండా పూర్తిస్థాయిలో సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రయివేట్ దుకాణాల్లో కూడా పర్యటించి నిర్ణీత ధరకే యూరియాను విక్రయించేలా చర్యలు చేపడుతామన్నారు. రైతులు వెనుదిరిగారు.

చంద్రబాబు పర్యటనతో ఒరిగిందేమీ లేదు : కాంగ్రెస్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజంపేట పర్యటన వల్ల ప్రజాధనం ఖర్చు, అధికార దుర్వినియోగం తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూల భాస్కర్ అన్నారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం రాజంపేటలో సామాజిక పెన్షన్లు పంపిణీ పేరుతో పర్యటించినప్పుడు ప్రజల ఆశలు నీరుగార్చే విధంగా ఆయన పర్యటన సాగిందన్నారు. రాజంపేట జిల్లా కేంద్రం చేస్తానని గాని ఎలాంటి హామీ ఇవ్వకుండా నియోజకవర్గ ప్రజల ఆశలు నీరుగార్చారని అన్నారు. తనకు తాను పొగుడుకోవడం, ప్రతిపక్షాన్ని విమర్శించడం, మాటలు గారడి చేసి పోయారని విమర్శించారు. పెన్షన్లు పంపిణీ కోసం ఇంత దూరం రావాల్సిన అవసరం లేదని, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా సంక్షేమ ఫలాలు అందించే బాధ్యత ఉంటుందని, ఈ పని గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా చేసిందని, కొత్తగా ప్రత్యేకత ఏమీ లేదని వాపోయారు. కోట్లు రూపాయల ప్రజాధనం, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారని ఆరోపించారు. రాజంపేట అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ప్రకటించలేదన్నారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి మూడున్నర సంవత్సరం అవుతున్నా ఒక్క రూపాయి కేటాయించలేదని పేర్కొన్నారు. డ్యాం కట్టిన దగ్గరే కడతామని మాటలు గొప్పగా చెప్పారన్నారు. గాలేరు, నగిరి కాలువకు ఒక్క రూపాయి ప్రకటించలేదని, ఖర్చు చేయలేదని, రైతులకు నీళ్లు లేకుండా రాయలసీమను రతనాలసీమగా ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఎన్నికల వాగ్దానం ప్రకారం రాజంపేట జిల్లా కేంద్రంపై ఎందుకు స్పష్టత ఇవ్వలేదని ప్రశ్నించారు. మెడికల్ కలాశాల పైన ఎందుకు స్పష్టంగా ప్రకటించలేదన్నారు. సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. హక్కుల కోసం ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, రైతులు, విద్యార్థి, యువజనులు ఐక్యంగా పోరాటాలతో పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

డిప్యూటీ డెంటల్ సర్జన్‌గా పుష్ప

ప్రజాశక్తి-పీలేరు

స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి డిప్యూటీ డెంటల్ సర్జన్‌గా డాక్టర్ జె. పుష్ప బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఆమె స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్‌ను కలిసి తన బదలీ ఉత్తర్వులను అందజేశారు. తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ వైద్యశాలలో దంత వైద్యురాలుగా పనిచేస్తున్న డాక్టర్ పుష్ప ఉద్యోగోన్నతి పై పీలేరు 100 పడకల ఆసుపత్రికి వచ్చారు. ఈమె గతంలోనూ పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో 2006 నుండి 2008 వరకు, 2014 నుండి 2023 వరకు దంత వైద్యురాలిగా పని చేశారు. అనంతరం చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీపై వెళ్లారు. డిప్యూటీ డెంటల్ సర్జన్‌గా తిరిగి పీలేరు ఏరియా ఆసుపత్రిలో బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఆమెకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్‌తో పాటు ఇతర వైద్యులు, వైద్య సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

అప్పులబాధతో టైల్స్ దుకాణం యజమాని ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మన్నూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న వైష్ణవి టైల్స్ షాపు యజమాని దామోదర్ రెడ్డి మంగళవారం చరవాణితో వీడియో రికార్డింగ్ చేస్తూ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న స్నేహితులు హుటాహుటినా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. అప్పుల బాధ తాళలేకనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డట్టు సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

డ్రైడేను తప్పక పాటించాలి

ప్రజాశక్తి-రామపురం

వారంలో ఒకరోజు శుక్రవారం తప్పకుండా డ్రైడే పాటించాలని మండల వైద్యాధికారి వినోద్ కుమార్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాడే నిర్వహించారు. లక్కిరెడ్డిపల్లి సబ్ యూనిట్ అధికారే జయరామయ్య ఆధ్వర్యంలో డ్రైడే గురించి వివరించారు. దోమలు వృద్ధి చెందకుండా వారంలో ఒకరోజు శుక్రవారం డ్రైడే పాటించాలని ఆయన సూచించారు. ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించేటప్పుడు డంపింగ్ యార్డ్‌లను ఎప్పటికప్పుడూ శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు లార్వాసర్వే సమయంలో ప్రతి ఇంటిని సందర్శించి సిమెంట్ తొట్లు, ప్లాస్టిక్ డ్రమ్ములు, పాత రోళ్లు, వాడి పారేసిన టెంకాయ బొచ్చెలు, పాత కూలర్లు ఫ్రిజ్లు తొలగించే శుభ్రం చేయించాలని తెలియజేశారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు చికెన్ గున్యా, మలేరియా వ్యాధుల గురించి విస్తారంగా ప్రచారం చేయాలన్నారు. ఆబైట్ మందును పిచికారి చేయించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రేఖా నాయక్ హెల్త్ సూపర్‌వైజర్లు ఉమామహేశ్వరి క్రిస్టఫర్ ఎం.ఎల్ హెచ్‌పిలు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ వినోద్‌కుమార్